



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 17 జూలై 2025 పేజీలు 05

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


## జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను

# పకడ్బందీగా అమలు చేయాలి

- కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించింది
- ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాగా ఎంపిక
- ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలి
- ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్, క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టా
- కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర



**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి / ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా,సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు,కోవ లక్ష్మి, అదనపు ఎస్. పి. చిత్తరంజన్, కేంద్ర మంత్రి వ్యక్తిగత కార్యదర్శి భరత్‌లతో కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని, నిర్ణీత సమయంలో పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

## గ్రామాల అభివృద్ధికి

# సమిష్టిగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల బ్యూరో,జులై16,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీనిక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఆపరేటర్లతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి

**- కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 16,సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికల సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 19 లక్షల రూపాయలతో నిర్మించిన ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ



శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి సందర్శించి కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారంపై సమీక్షించి, పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి, వంటశాలను పరిశీలించారు. ( మిగితా...2లో )

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర**

**వాంకిడి,జులై16,సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ అనారోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్



(స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మిలతో కలిసి సందర్శించి ఔషధ నిల్వల గదిని పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు, సిబ్బందికి సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి.

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, ఐడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో పాడయిన ఆర్.ఓ. ప్లాంట్ను మరమ్మత్తు చేసి పునఃరుద్ధరించి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 17 జులై 2025

# జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించింది- ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాగా ఎంపిక - ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలి - ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్, క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టాలి- కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర**



మొదటి పేజీ తరువాయి...

అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో అమలు చేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించిందని, ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాకు ఎంపికైందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం ప్రకారం ప్రతి ఆస్పిరేషనల్ జిల్లాలో నీతి అయోగ్ ద్వారా గిరిజనులకు మౌలిక వసతులు కల్పన కొరకు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రతి ఆస్పిరేషనల్ ప్రాంతంలో కేంద్ర మంత్రులు పర్యటించి అమలు చేస్తున్న పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధానమంత్రి జన్ మం పథకంలో భాగంగా పి.వి.టి.జి. గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతులు, ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, వైద్య సేవలు, సామాజిక భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని,కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జల్ మిషన్ క్రింద శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అర్హులైన వారందరికీ 100 రోజులు పనిని కల్పించాలని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలని, ప్రధానమంత్రి సమ్మన్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారులకి ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్, క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టాలని, పోషణ్ అభియాన్ క్రింద గర్భిణులు, బాలింతలు, బరువు, ఎత్తు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. స్వచ్ఛ అంగన్ వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం వైద్యులు, నర్సులు, సిబ్బంది ఖాళీలు లేకుండా భక్తి చేయాలని, అర్హులైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ క్రింద పి.వి.టి.జి. లు 3 వేల 500 కుటుంబాలకు అందరికీ నివాస గృహాలు నిర్మించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న కేంద్రమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ మిషన్ కింద నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి రీడింగ్ గదులు, లైబ్రరీ గది, మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులను గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలతో కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జనకాపూర్ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇండ్ల భవనాన్ని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అర్హులైన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని తుంపెల్లి గ్రామంలో జాతీయ జెండా మిషన్ క్రింద అందిస్తున్న శుద్ధ నీటి ట్యాంకును పరిశీలించారు. గ్రామంలోని ఇగురపు లక్ష్మి ఇంటిని సందర్శించి శుద్ధ జలం అందుతున్న వివరాలను యజమానితో మాట్లాడి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలలో నెలకొన్న మరమ్మత్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, విద్యార్థులకు అందించే త్రాగునీరు, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి ఒక రోజు అక్కడ నిద్రించాలని, మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పోష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ప్రభుత్వంచే గుర్తించబడిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన వంట సాగు మెళకువలను అందించాలని తెలిపారు. నివాస స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం పొందుతున్న లబ్దిదారులు నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టడంతో పాటు నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన జేస్మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాలు, మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసేలా పనులను పర్యవేక్షించాలని తెలిపారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి నిబంధనల ప్రకారం మంజూరు చేసే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మోటార్లు, పైప్లైన్ల పేజీ మరమ్మత్తులను తక్షణమే చేపట్టిన నీటి సరఫరాను పునఃరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేలా సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ అందించాలని, అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని తెలిపారు. నర్సరీలలో మొక్కల పెంపకం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, అర్హులైన జాబ్కార్డులు కలిగిన ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి

**- కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర**

మొదటి పేజీ తరువాయి....



అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, టీచర్లు ఏక రూప దుస్తులు ధరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు సరైన సమయంలో పోషక ఆహారాన్ని అందించాలని, బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆంగ్లంలో వ్రాసిన కథలపై విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ధ్రువపత్రాలు అందజేశారు. భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ సౌజన్యంతో అందించిన సంచార సైన్స్ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు హరీష్ బాబు, కోవ లక్ష్మి లతో కలిసి సందర్శించి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి సేవలు అందిస్తున్న డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి, ఆసుపత్రిలోని వివిధ వార్డులలో చికిత్సలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకులను ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థుల వివరాలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న కేంద్ర సహాయ మంత్రి బృందాన్ని భవన సముదాయంలోని స్టేట్ చాంబర్ లో శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర**

మొదటి పేజీ తరువాయి..

అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణులు సకాలంలో అవసరమైన పరీక్షలు నిర్వహించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై గర్భిణులకు వివరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని లింబుగూడ పి.వి.టి.జి. గ్రామంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, కంప్యూటర్ తరగతిగది, పంచాయతీ కార్యదర్శి గదిని పరిశీలించారు. వెబ్ సైట్ ద్వారా ఖాన్ ఆన్లైన్ తరగతులను విద్యార్థులతో కలిసి వీక్షించారు. గ్రామాలలో బహుళార్థక ప్రయోజన కేంద్రాలు సంతృప్తికరంగా ఉన్నాయని, ఈ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలు ఒకే చోట అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి అధికారులతో కలిసి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**జైనథ్ సిఐ డి సాయినాథ్**

**బేల, జులై 16, సూర్య మేజర్ న్యూస్ :**

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని జైనథ్ సీఐ సాయినాథ్ అన్నారు. బుధవారం మండలము లోని సాంగిడి గ్రామములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిఐ డి. సాయినాథ్,ఎస్సై మధు కృష్ణ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 12 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా గ్రామస్తులు తీర్మానం చేయాలని సూచించారు. ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు త్వరలో కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. 24 గంటలు పర్యవేక్షించే విధంగా జిల్లా పోలీసు సిబ్బంది కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అప్రమత్తమై ఉంటారని ఎలాంటి ఆసాంఘిక సంఘటన చోటుచేసుకున్న గమనించి అప్రమత్తం చేసే దిశగా ఉంటారని అదేవిధంగా ఎలాంటి సంఘటనలను చోటు చేసుకున్న నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమలో గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లాభాల ప్రకటనపై మౌనం ఎందుకు ?

### -కమిటీల పేరుతో కాలం గడుపుతున్న ప్రాతినిధ్య సంఘం

### -సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

**మందమర్రి, జులై 26, సూర్య మేజర్ న్యూస్**

కమిటీల పేరుతో కాలం గడుపుతున్న ప్రాతినిధ్య సంఘం కార్మికుల లాభాల ప్రకటనపై మౌనం ఎందుకు వహిస్తున్నారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ప్రశ్నించారు. బుధవారం కాసిపేట–2 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక సమస్యలపై సిఐటియు కల్పిస్తున్న అవగాహనను గత కొంత కాలంగా గమనించి సురేష్ ఆధ్వర్యంలో ముందుకు వచ్చిన కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన సంఘం స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతూ కాలపరిమితులు లేని కమిటీల పేరు చెప్పి కాలం గడుపుతున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికే క్యాడర్ స్కీముల కమిటీ పేరుతో ఆరు నెలలు గడిపారని, మారుపేరులతో సమస్యపై గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కమిటీ అని చెప్పి చేతులెత్తేసారని, ఇక కార్మికులందరూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సొంతింటి కల కోసం ఊసే ఎత్తడం లేదని, పైగా యాజమాన్యం ఎంతో ఖర్చు పెట్టి కొత్త క్వార్టర్ లు కడుతున్నామంటే వ్యతిరేకించకుండా చూస్తూ ఉండిపోవడం ఏ విధంగా సరైనదని అన్నారు. దానికి బదులు ఎవరి క్వార్టర్ వారికే ఇస్తే యాజమాన్యంపై ఎలాంటి భారం పడకుండా సొంతింటి కల నెరవేరుతుందని, పెర్క్స్ పై ఆదాయపన్ను మాఫీలో అధికారులకు లేని అడ్డంకి కార్మికులకు ఎందుకు వస్తుందో



స్ట్రక్చరల్ సమావేశాల్లో ప్రశ్నించకుండా కాల పరిమితి లేని కమిటీకి ఒప్పుకున్న ఘనత ఈ గుర్తింపు సంఘానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే లాభాల ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకుండా ఆలస్యం చేయడం సరికాదని ఈ నెలలో లాభాలు ప్రకటించి వాటా చెల్లించాలని, స్థానిక సంస్థల ఎన్నికల పేరు చెప్పి లాభాల వాటా ఆలస్యం చేసే అవకాశం లేకపోలేదని, సింగరేణిలో నిర్వహించిన ఎన్నికలకు రెండు సంవత్సరాల కాలపరిమితి గడువు ముగియ వస్తున్నందున గెలిచిన సంఘం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రాతినిధ్య సంఘం పదేపదే వినతి పత్రాలు ఇస్తూ శాలువాలు, బొకేలకే పరిమితమయ్యారని, మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెస్తున్న పని గంటల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఒకవైపు సమ్మెకు మద్దతు తెలిపిన ఐఎన్టియుసి, ఇంకోవైపు అసంఘటిత రంగంలో పని గంటల పెంపుకై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కనీస వేతనాల చైర్మన్ స్పందించి తన వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై అనునిత్యం అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తూ ముందుకు పోతున్నామని, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని, నిజాయితీగా పనిచేసే యూనియన్ లో ఉండి సమస్యలపై అటు యాజమాన్యం, ప్రభుత్వాలతో పోరాటాలు చేసేలా సన్నద్ధం కావాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్వెంకటస్వామి, అల్లి రాజేందర్ లతో పాటు రాష్ట్ర నాయకులు నరహరి, ప్రచార కార్యదర్శి మెండు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ బుద్ద సురేష్, ధనిశెట్టి సురేష్, కటకం రమేష్, మహేష్, నవీన్, పంబాల హనుమంతు, శరణ్, ప్రదీప్, దుర్గం హనుమంతు, రాజేందర్ లు పాల్గొనగా యూనియన్ లో చేరిన వారిలో రాజశేఖర్, వినోద్, వెంకటేష్, సంతోష్, చైతన్య, రాజశేఖర్, సంపత్, రాజు, వెంకటేశ్, రాము, రంజిత్, గురు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

**లక్షెట్టిపేట, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గంపలపల్లి గ్రామంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్



సిబ్బంది కలిసి వంగిన పోల్స్ సరి చేయడం ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగ్, లూస్ లైన్స్ సరిచేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ ఉత్తం మాట్లాడుతూ రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి అని దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందియడమే తమ లక్ష్యం అని అన్నా రు. ఈ కార్యక్రమంలో డిఈ కైసర్, ఏడిఈ ప్రభాకర్, ఏఈ గణేష్, ఎల్ఐ రవికుమార్, స్థానిక విద్యుత్ సిబ్బందిరైతులు పాల్గొన్నారు.

## సోన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన

### -నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనా

**సోన్, జులై 16 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో గల సోన్ పోలీస్ స్టేషన్ ను బుధవారం ఏఎస్పీ రాజేష్ మీనా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ వచ్చిన ఎస్పీ మీనాకు



మొదటగా సిబ్బంది గౌరవ వందనాన్ని అందించారు. అనంతరం ఏ ఎస్ పి పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు లేకుండా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులకు గౌరవం ఇవ్వాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంగా కనిపించడంతో సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బందిని వారి వ్యక్తిగత సమస్యలు గానీ, డ్యూటీ సమస్యలుగాని ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై కె. గోపి, లక్ష్మణ చందా ఎస్సై శ్రీనివాస్, మామడ ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ లో ఫుడ్ ఫెస్టివల్

**మంచిర్యాల టౌన్, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల నగరపాలక సంస్థ లో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపాలిటీ,మెప్మా ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ఆవరణలో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర కమీషనర్



డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు తో జూన్ 2 న ప్రారంభమైన 100 రోజుల ప్రణాళిక లో అన్ని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థ లో పలు కార్యక్రమంలు కు శ్రీకారం చుట్టారు.ఇందిర మహిళ శక్తి యూనిట్ సభ్యులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో పలు తెలంగాణ రుచులతో, రక రకాల ఫుడ్స్ తో భోజన ప్రియులు ను ఆకట్టుకున్నాయి.ఇందిర మహిళ శక్తి యూనిట్ వారు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ఫుడ్స్ చాలా రుచికరంగా ఉన్నాయని సందర్శకులు హర్షం వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ సంపత్ కుమార్,మున్సిపల్ మేనేజర్ కరుణాకర్,బ్యాంకు రీజినల్ మేనేజర్ ప్రభుదాస్, మెప్మా టీ ఎం సి చెంద్రయ్య,సి ఓ లు సుజాత,అరుణ,సరోజ, డి ఈ ఓ సునీత,పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, తదితరులు,పాలుగోన్నారు.

### కేంద్ర మంత్రి హర్ష మల్హోత్రాకు వినతి పత్రం ఇచ్చిన

## మాలి సంఘం నాయకులు

**కాగజ్నగర్, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

మాలి కులస్తులమైన మేము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆంధ్రాలో ఎస్టీలుగా తెలంగాణలో బీసీలుగా ఉన్న కారణంగా గత 20 సంవత్సరాలు అనేక ఉద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిన కారణంగా గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచుతూ అందులో మాలి



కులస్తులను కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపించింది. గత రెండు సంవత్సరాలుగా ఆ బిల్లు కేంద్రం వద్ద పెండింగ్లో ఉంది. కావున వెంటనే దానిని ఆమోదించి మాలిలకు ఎస్టీ హోదా కల్పించి మహాత్మ జ్యోతిరావు పూలే వారసులైన మాలికులస్తులకి సామాజిక న్యాయం కల్పించాలని సవినయంగా ప్రార్థిస్తున్నాము అని ఈరోజు బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రిని కలిసి విన్న వించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర తప్పకుండా తదుపరి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమం లో అఖిల భారతీయ మలి మహా సంఘం రాష్ట్ర, జిల్లా యువజన సంఘం నాయకులు నాగోషే శంకర్, కవుడే దత్తు,సెండే సోమేశ్వర్, నాగోషే సాగర్, గుర్నులే మారుతి, కొట్రంగే సాగర్,మోహర్లే శ్రీకాంత్ పాల్గొవడం జరిగింది.

### చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే

## కఠిన చర్యలు ఎస్సై శ్రీకాంత్

**సారంగాపూర్,జులై 17,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అడెల్లి గ్రామంలో అద్దెకు ఇచ్చిన ఒక ప్రైవేట్ భవనంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్న సమాచారంతో దాడి నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వారి వద్ద నుండి 38,340 రూపాయల నగదు ను మరియు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా పేకాట,మట్కా,జూదం, నిషేధిత మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు సేవించిన సరఫరా చేసిన సమాచారం అందించాలని ఆయన సూచించారు. సమాచారం అందించిన వారి విషయాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఈపి ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్స్ కు

### సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు చేయుటపై శిక్షణ

**శ్రీరాంపూర్ జులై 16 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా వృత్తి శిక్షణ కేంద్రంలో ఈపి ఆపరేటర్సు, ఎంవి డ్రైవర్లకు రెండు రోజుల సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు చేయుట పై శిక్షణ కార్యక్రమం రక్షణ అంతర్గత విభాగం వారిచే బుధవారం ప్రారంభించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్




మేనేజర్లు మాట్లాడుతూ ఈపి ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్స్ భద్రత ప్రమాణాలు పాటిస్తూ, స్వీయ రక్షణ పాటిస్తూ, జాగ్రత్తగా పని చేయాలని, గనులలో ప్రమాదాల నివారణకు సిఎంఆర్ 2017 లో నిర్దేశించిన రెగ్యులేషన్ ప్రకారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ తయారుచేసి అమలుపరచడంలో సింగరేణి లో జరుగుతుందని మరియు ఎవరి పనికి సంబంధించిన సిఓపి మరియు ఎస్ఓపి పాటించాలని, ఏమైనా లోటుపాట్లు కనిపిస్తే, గమనిస్తే సంబంధిత సూపర్వైజర్ల లేక అధికారులకు తెలియజేసి తగు భద్రత చర్యలు చేపట్టాలని తద్వారా ప్రమాదాలు నివారించాలని, సింగరేణిలో రక్షణ పెంపొందించడానికి యాజమాన్యం చాలా చక్కటి బాధ్యతలు శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్స్, ఎంవి డ్రైవర్స్ అన్ని రక్షణ చర్యలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని తద్వారా ప్రమాద రహిత సింగరేణిగా లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఏరియా రక్షణాధికారి అజయ్ కుమార్, ఎస్ ఐ ఎం టి ఏ ఆర్ ఇంచార్జ్ విజయ్ కుమార్, వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ కమ్రుద్దీన్ వృత్తి శిక్షణ కేంద్రం శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం ను సన్మానించిన అధికారుల సంఘం

**రెబ్బెన, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా అధికారుల సంఘం ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి, సేవా సమితి అధ్యక్షురాలు పద్మ విజయ భాస్కర్ రెడ్డి లను మంగళవారం సాయంత్రం గోలేటి లోని జిటి



సిఓఏ క్లబ్ లో సన్మానించారు. గత పన్నెండు ఏళ్లుగా రక్షిత నీటి కోసం ఇబ్బంది పడ్డ గోలేటి టౌన్ షిప్ వాసులకు సురక్షిత తాగు నీరు అందించేందుకు కృషి చేశారని వక్తలు కొనియాడారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఐదు బోరుబావులను వేయించి వాటి ద్వార గోలేటి టౌన్ షిప్ కు రక్షిత నీరు అందించేలా పనులు చేయించినదుకు సన్మానించి పూల మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మరియు ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, డిజిఎం( ఐ ఈ డి) ఉజ్వల్ కుమార్ బెహరా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, డిజిఎం( వర్క్ షాప్) కృష్ణ మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా పై అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట, జూలై 16, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం సికిల్ సెల్ అనీమియా పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ మరియు సబ్ యూనిట్ అధికారి నాందేవ్ లు ఫెసిలిటేటర్లుగా పాల్గొని విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా రుగ్మత గురించి వివరణాత్మకంగా తెలిపారు. ఈ




సందర్భంగా అల్లాడి శ్రీనివాస్ మాట్లాడుతూ "సికిల్ సెల్ అనీమియా ఒక జెనిటిక్ (వంశపారంపర్య) రక్త వ్యాధి. ఈ వ్యాధిలో ఎర్ర రక్త కణాలు వక్రాకారంలోకి (కొడవలి ఆకారంలోకి) మారి రక్త ప్రసరణలో ఆటంకం కలిగిస్తాయి. ఇది ప్రధానంగా గిరిజన సమాజాల్లో ఎక్కువగా కనిపిస్తున్న సమస్య. ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకోవడం, వైద్య సలహాలు పాటించడం ద్వారా దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. క్యారియర్గా ఉన్న వాళ్లు ఇంకో క్యారియర్ ను పెళ్లి చేసుకుంటే పుట్టే పిల్లలు సికిల్ సెల్ బారిన పడే అవకాశం ఉందని పలు ఉదాహరణలతో వివరించారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి నాందేవ్ మాట్లాడుతూ "సికిల్ సెల్ అనీమియా రుగ్మతకు సంబంధించిన లక్షణాలు, జాగ్రత్తలు మరియు చికిత్సా విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ శాతం బాధితులు ఉండటం వల్ల సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని గిరిజన పాఠశాలల్లో సికిల్ సెల్ అనీమియా నిర్ధారణకై రక్త పరీక్షల శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులతో సికిల్ సెల్ అనీమియా పై మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు పేట వైద్యాధికారి డా. సతీష్, గిరిజన బాలికా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగు సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్లారెడ్డి, ఏ ఎన్ ఎం లు సుజాత, సుమిత్ర, హెల్త్ అసిస్టెంట్ గఫూర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

**లక్షెట్టిపేట, జులై 16, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో బుధవారం గృహహింస చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... మహిళా చట్టాలు, గృహహింస చట్టంపై, మహిళలు అవగాహన కలిగి ఉండాలని. మహిళలపై జరుగుతున్న దాడులు శరీరకంగా, మానసికంగా, అరికట్టాలంటే మహిళలలో చైతన్యం రావాలన్నారు. గృహ హింస, దిశా చట్టం, సఖి సెంటర్, శిక్షల గురించి వివరించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల గురించి తెలుసుకొని బాధ్యతతో నడుచుకుంటూ సమాజంలో మంచి పౌరులుగా రాణించలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్,ఏ జి పి సత్యం, ఉపాధ్యక్షులు నలినీకాంత్, ఎంపీడీవో సరోజ, కారుకూరి సురేందర్, శ్రీధర్, అదనపు ఎస్ ఐ వై రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం జిల్లా భాజపా కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి హర్ష మల్హోత్రా

**కాగజ్నగర్ టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

వెనకబడ్డ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది అని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రహదారుల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయాన్ని కేంద్ర సహాయ మంత్రి వర్యులు హర్ష్ మల్హోత్రా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మరియు భాజపా నాయకులు కేంద్ర మంత్రిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ వెనకబడ్డ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయిస్తుందని, అందులో భాగంగా జల్



జీవన్ మిషన్, పీఎం జన్మన్, పీఎం జుగా, రూర్బన్, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపి తదితర పథకాల సమీక్షకై తాను రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చానని తెలిపారు. చాలా అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. అనంతరం భాజపా జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో కేంద్ర మంత్రి వర్యులు మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, మాజీ జడ్పీటీసీ అరిగేల నాగేశ్వర్ రావు, కోట్నాక విజయ్, కృష్ణ కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, అసెంబ్లీ కన్వీనర్లు గొల్లపల్లి వీరభద్ర చారి, సొల్లు లక్ష్మి, మాజీ ఎంపిపి అరిగేల మల్లికార్జున్, ఆంజనేయులు గౌడ్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

### -ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

### -జిఎం జి దేవేందర్

**మందమర్రి, జులై 16, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి భూగర్భ గనులలో విధులు నిర్వహించే కార్మికులు హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. మంగళవారం కాసిపేట 1, కాసిపేట 2 గనిలో విధులు నిర్వహిస్తూ 100 హాజర్లు పూర్తి చేయని కార్మికులకు,



వారి కుటుంబ సభ్యులకు మంగళవారం మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో జిఎం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విధులకు సక్రమంగా హాజరు కాకుండా గైర్హాజరు అయితే ఉద్యోగి కుటుంబం ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సంస్థ కూడా నష్టపోతుందని అన్నారు. ఈ రోజుల్లో ప్రైవేటు సంస్థల్లో చిన్న ఉద్యోగం సంపాదించడం కష్టమైన పని అని అలాంటిది ప్రతిష్టాత్మక సంస్థ అయిన సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలని అన్నారు. ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలను యాజమాన్యం అందిస్తున్నదని దేశ అభివృద్ధిలో తల వంతు బాధ్యతను నిర్వర్తించడం కర్తవ్యం గా భావించాలని గైర్హాజరు ఉద్యోగులకు జిఎం సూచించారు. యువ కార్మికుల తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగ ఆవశ్యకతను తెలియజేస్తూ ఉద్యోగం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సివిల్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానం

**శ్రీరాంపూర్ జూలై 16 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ బుధవారం సివిల్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన డి. వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియాకు విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, ఏజిఎం సివిల్ క్వాలిటీ నవీన్, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఏవీ రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు కే. రాజేందర్, శ్రీధర్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఇన్చార్జి క్వాలిటీ కె. వెంకటేశ్వర్ రెడ్డి, సి హెచ్ పి ఎస్ఈ చంద్ర లింగం, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గాంధారి మైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మందమర్రి సిఐ శశిదర్ రెడ్డి

**రామకృష్ణాపూర్, జులై 16, సూర్య మేజర్ న్యూస్**

జూలై 20 వ తేదీ ఆదివారం బొక్కలగుట్ట వద్ద గల గాంధారి మైసమ్మ దేవాలయంలో జరిగే బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా జాతర ఏర్పాట్లను పరిశీలించిన మందమర్రి సిఐ శశిదర్ రెడ్డి. అమ్మవారిని దర్శనం కోసం జాతరకు వాహనాలలో వచ్చే భక్తులు వారి వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో నిలిపే పార్కింగ్ ఏరియాలను పరిశీలించి స్థానిక ఎస్సై జి రాజశేఖర్ కు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మందమర్రి సిఐ శశిదర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, క్యాతనపల్లి మున్సిపాలిటి కమిషనర్ రాజు, హెడ్ కానిస్టేబుళ్లు సత్తయ్య, జంగు, ఓంకార్, అఖిల్, ఆలయ నిర్వహణ ఆధికారి, ఆలయ ప్రధాన కమిటీ సభ్యులు సత్తయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

### ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో

## విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

**భైంసా టౌన్,జూలై 16,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషన్ తరగతులు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకార్ లక్ష్మణ్ గారు ముఖ్య వక్తగా మాట్లాడుతూ విద్యార్థులుగా మనం సమయాన్ని విలువైనదిగా భావించి, మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దిశగా చదువుకోవాలి. మనపై మనకి నమ్మకం కలిగి ఉండాలి.క్రమశిక్షణతో జీవించి, పట్టుదలతో ముందుకు సాగితే తప్పక ఉన్నత శిఖరాలను అధిరోహించగలం అని విలువైన సూచనలు చేశారు.ఈ తరగతిలో మరో మోటివేషన్ స్పీకర్ అనిల్ దుగ్గే పాల్గొని విద్యార్థులలో తాత్కాలిక ఓటములను అధిగమించే విధానం, ఆత్మవిశ్వాసం, మరియు లక్ష్య సాధనపై స్ఫూర్తిదాయకమైన సూచనలు అందించారు. భైంసా పట్టణం ఏపీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ



వికాసంపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా వాడేకార్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు గారు గత 20 సంవత్సరాలుగా ఉచితంగా దేశవ్యాప్తంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శిక్షణ అందిస్తూ వస్తున్నారు. ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకూ ఉచితంగా ఇంపాక్ట్ తరగతులు అందిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్య స్పష్టత, సమయపాలన వంటి నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ తరగతులు ఉపయోగకరంగా నిలిచాయి.